# బైబిలులోని అద్భుతాలు

బైబిలు దేవుని గ్రంథం కాదని నిరాకరించడానికి చెప్పబడే ఒక సాధారణమైన సాకు అది "అద్భుతాలతో నిండియున్నదని." ఈ కారణాన్ని బట్టి, బైబిల్లోని అద్భుతములను చర్చించకుండ ఉంటే బైబిలు దైవ ప్రేరేపణ మరియు అధికారం అనే అంశం అసంపూర్ణంగా మిగిలిపోతుంది. ఊహాతీతమైన కార్యములను వర్ణించడానికి బైబిల్లో పరిశుద్ధాత్మ ఉపయోగించిన పదం "అద్భుతము." సాధారణమైన ప్రకృతియే అద్భుతంగా ఉంటుంది, సహజ ప్రకృతి సూత్రాలకు విరుద్ధంగా ఆశ్చర్యమైన కార్యాలను దేవుడు కలుగజేసినట్టు అనేక సంఘటనలను బైబిలు తెలియజేస్తుంది. ఈ అద్భుతాలు క్రైస్తవాధిక్యానికి ఋజువులుగా ఉన్నాయి. సాధారణమైన మానవ శక్తికి అతీతమైన కార్యాలివి. ఇవి ఉదాహరణల ద్వారా చాలా స్పష్టంగా నిర్వచింపబడ్డాయి: ఐగుప్తులోను, ఎఱ్ఱ సముద్రము లోను, అరణ్యములోను మోషే చేసినవి; అగ్ని గుండములోను, సింహపు బోనులోను దేవుని సేవకుల అనుభవాలు; యేసు నీళ్లను ద్రాక్షరసంగా మార్చినది; అప్పటికప్పుడే ఆయన కలిగించిన స్వస్థతలు, చనిపోయినవారిని బ్రతికించడంలాటివి; రొట్టెలను, చేపలను విస్తరింపజేయడం; ఆయన శిష్యులు పాములను ఎత్తిపట్టుకొనడం; వగైరాలు.

బైబిలు అద్భుతాలను (రేష్నలైజ్) కారణ సహితంగా వివరించడానికి చేసే ప్రయత్నమో, లేక బైబిలు అద్భుతాలను చేసినవారిని మానసిక వేత్తలలో అగ్రగణ్యులని చిత్రించడమో అయిదువేల మంది ఆకలిగొనిన వారికి ఆహారం పెట్టడం, లేక లాజరుకు తిరిగి ప్రాణ ప్రాప్తినొసంగడంలాటి వాటిని వివరించడానికి సరిపోవు. ఆలాటి బైబిలు అద్భుతాలు చారిత్రక వాస్తవాలైనా అయ్యుండాలి లేదా కట్టుకథలైనా అయ్యుండాలి. ఆచరణలోని వాటి ఫలితాలతోపాటు, బైబిలు అద్భుతాలు దైవ సందేశానికి అధికార హోదాను యివ్వడానికి రూపించబడ్డాయి. అవి మోషేకును, క్రీస్తు ప్రభువునకును, అపొస్తలులకును పరిచయం కలిగించే యోగ్యతా పత్రాలైయున్నాయి.

### అద్భుతాలను నిరాకరించడానికిగల మానవ ఆధారము

మనస్తత్వ నిరూపణతో అద్భుతాలను వివరించే ప్రయత్నం సరిపోదన్న సంగతిని ముందుగా చూచాం. బైబిలు అద్భుతాలకును, ప్రకృతి చట్టాలకును మధ్య వంతెన కట్టడానికి

చేసిన ప్రయత్నమది. అవిశ్వాసులలో అనేకులు బైబిలు అద్భుతాలు నిజాలు కావని తలంచుతారు. "అద్భుతాలు ఆరంభమైతే, చరిత్ర అంతమౌతుంది" అని వారంటారు. అద్భుతాలు అసాధ్యమని వారు తలంచుతారు. వాస్తవమైన అద్భుతాలకు వ్యతిరేకంగా వారు మూడు ఆక్షేపణలను తెలియజేస్తారు: (1) "ఏ సాక్ష్యము అద్భుతాన్ని నిరూపించ లేదు," (2) "విజ్ఞాన శాస్త్రం చెప్పే ప్రకృతి సమతౌల్యం అద్భుతాలను అసాధ్యం చేస్తుంది," (3) "నిజ దేవుని ఆరాధించనివారు మరియు యితరులు చెప్పుకునే అద్భుతాలు ఎలా చట్టరీతిగా చెల్లవో అలాగే బైబిలు చెప్పుకునేవి కూడా."

## "ఏ సాక్ష్యము అద్భుతాన్ని నిరూపించలేదు"

స్కాట్‌లాండ్‌కు చెందిన డేవిడ్ హ్యూమ్ అనే ఒక సందేహవాది (1711–76), సాక్ష్యము ఎంత నమ్మదగినదైనా, ఏ సాక్ష్యమూ అద్భుతాన్ని రుజువు చేయలేదు అని అంటాడు. అద్భుతాలనేవి పరిహాస అంశాలేగాని వివాదాంశాలు కావని అతడంటాడు.[1] ఏదియెలాగున్నా, నమ్మదగిన సాక్ష్యాధారం యొక్క విలువపట్ల లోకం యొక్క అభిప్రాయానికి హ్యూమ్ తీసికొన్న తనకు యిష్టమైన స్థితి వ్యతిరేకిస్తుంది. లోకంలోని న్యాయస్థానాలే సాక్షులయొక్క మాటమీద ఆధారపడి నిజపరచేలా ఏర్పరచబడ్డాయి. పైగా, మహాత్మాగాంధీ యొక్క చారిత్రకత, చరిత్ర రికార్డులమీదనే ఆధారపడియుంది.

ప్రకృతి చట్టం ప్రకృతిలో ఎంత స్థిరంగా ఉందో నమ్మదగిన సాక్ష్యాధారం యొక్క తప్పులు లేమి అంతే స్థిరంగా ఉంది. మానవ అనుభవంతో స్థాపింపబడిన ప్రకృతి స్థిరత్వం, ప్రకృతి చట్టంగా అంగీకరించబడుతుంది. ఖచ్చితమైన అదే విధంగా, నమ్మదగిన సాక్ష్యధారము, మానవ అనుభవమువలన స్థిరపరచబడినదై, ప్రకృతి చట్టంగా అంగీకరింప బడుతుంది. అద్భుతాలను నిరాకరించడానికి ఒకడు ప్రకృతిలోని స్థిరత్వాన్ని కారణంగా పట్టుకొన్నట్టయితే, మానవ సాక్ష్యంమీద ఆధారపడే చట్టాన్ని అతడు త్రోసిపుచ్చుతున్నాడు. ఒక ప్రకృతి చట్టానికి వ్యతిరేకంగా మరో ప్రకృతి చట్టాన్ని నిలుపుతాడు. ఒక అద్భుతాన్ని దూరంగా తొలగించడానికి, (ప్రకృతి చట్టాన్ని ఉల్లఘించడం) అతడు మరొక అద్భుతాన్ని అంగీకరించవలసియుంటుంది!

దానికితోడు, తన సొంత వ్యక్తిగత అనుభవమనే సంకుచితమైన హద్దుల్లోతప్ప, ప్రకృతి యొక్క స్థిరత్వమందలి ఉన్న హ్యూమ్ యొక్క విశ్వాసం సాక్ష్యంచేతనే బలపరచ బడుతుంది. "ఇతర తరాలలో, శతాబ్దాలలో" అతనికి తెలిసిన, జరిగిన విషయమంతా కేవలం సాక్ష్యంవలననే. అందునుబట్టి, సాక్ష్యాన్ని అంగీకరించడానికిగాను సాక్ష్యాన్ని త్రోసివేశాడు. రుజువును స్థాపించడానికి మానవ సాక్ష్యము సరిపోదన్న తన రీజనింగ్‌లోని దోషాన్ని హ్యూమ్ కొన్ని సార్లు గ్రహించుతాడు. అతడు దాన్ని యిలా అంగీకరిస్తాడు: "అద్భుతాలు ఉండవచ్చు లేక సాధారణమైన ప్రకృతి మార్గానికి అతిక్రమణలు ఉండవచ్చు ననుకుంటా ..., అలాటి వాటికి రుజువు మానవ సాక్ష్యమని నేను సమ్మతిస్తా."[2] తాను అంగీకరించడానికి యిష్టపడిన ఒక ఉదాహరణను అతడు ఉదహరించాడు:

> ఈ విధంగా, రచయితలందరు, అన్ని భాషలలో, జనవరి 1, 1600 మొదలు భూమి

> యందంతటిమీద ఎనిమిది రోజులపాటు సంపూర్ణంగా చీకటిమయంగా ఉండి పోయినట్టు అంగీకరించారనుకుందాం: అసాధారణమైన ఆ సంభవాన్ని గూర్చిన పారంపర్యం జనుల మధ్య బలంగా నాటుకొని పోయిందనుకుందాం: ఇతర దేశాలకు పయనించినవారు తిరిగి వచ్చి అదే పారంపర్యాన్ని ఏ విధమైన పరస్పర విరుద్ధం గాని, మార్పుగాని లేకుండా తెచ్చారనుకుందాం: ప్రస్తుతపు మన తాత్వికులు, ఆ వాస్తవాన్ని సందేహించేదానికి బదులు, అది నిశ్చయమని స్వీకరించవలసిన వారైయుంటారు, ..."[3]

ఆ విధంగా అతడు అంగీకరించిన తరువాత, అద్భుతాన్ని స్థాపించడంలో మానవ సాక్ష్యము యొక్క బలాన్ని గుర్తించి, ఈ ఆక్షేపణతో మతానికి వ్యతిరేకంగా తన పరపక్ష ద్వేషాన్ని ప్రదర్శించాడు:

> అయితే ఈ అద్భుతం ఏ మత విధానానికైనా ఆరోపింపబడాలా...యిదే పరిస్థితి మోసానికి పూర్ణమైన రుజువుగను, జ్ఞానంగల మనుష్యులందరు ఈ వాస్తవాన్ని నిరాకరించడానికి సరిపోయినంత బుద్ధి ప్రసాదింపబడడం మాత్రమేగాక, యిక ముందు పరీక్ష లేకుండానే దాన్ని నిరాకరించువారై యుంటారు.[4]

మత సంబంధంకాని అద్భుతం సాక్ష్యంద్వారా రుజువు చేయబడినట్టు హ్యూమ్ ఉదహరించడంతోపాటు, దాన్ని తప్పుగా రూపించేది మరింత అద్భుతమైనప్పుడు, రిపోర్టు చేయబడ్డ అద్భుతాన్ని నమ్మాలని కూడా అతడు అంగీకరించాడు: "అది స్థాపింప బూనుకున్న వాస్తవంకంటె, దాని అబద్ధం ఎక్కువ అద్భుతం కానియెడల అద్భుతాన్ని స్థాపించడానికి ఏ సాక్ష్యము సరిపోదు, ..."[5] బైబిలు అద్భుతములు తప్పైయున్నట్టయితే, బైబిలు, దాని లేఖకులు, సత్యముకొరకైన దాని ప్రభావము, మనిషి ప్రశ్నలకు సమాధానం చెప్పబడనివి గాను, జవాబులేనివిగాను విడిచిపెడతాయని హ్యూమ్ ఆలోచించడం తప్పు. దాని అద్భుతములు నిజమైనవైతే, సత్యమైన ప్రతిదానిపై బైబిలు యొక్క బలీయమైన ప్రభావం అర్థసహితంగా ఉంటుంది, దాని అద్భుతములు కేవలం కట్టుకథలే అయినట్లయితే, దాని ప్రభావము వివరించబడలేనిదై యుంటుంది.

రిపోర్టు చేయబడిన క్రైస్తవ్యం యొక్క అద్భుతాలు ఏదోయొక మూలన చేయబడినవి కావు; పైగా అవి చాలా విభిన్నములైనవి. మరియు అవి ఢెబ్భై ఏండ్ల పైబడిన కాలంలో జరిగాయి. అవి అబద్ధాలని ఊహించడం–వేలకొలదిమంది మోసపరచబడ్డారని – వారిలో కొందరు తమ విశ్వాసంకొరకు మరణించిన వారున్నారు అనేవి అద్భుతాల వాస్తవికతను అంగీకరించడంకంటె ఎక్కువ కష్టమైనవి. ఊదాహరణకు, ఆహారాన్ని రెట్టింపు చేయడంలో అనేకమంది పాల్గొన్నారు. ఆహారపు లేమిని అపొస్తలులు చూచారు, అది రెట్టింపు కావడం కనిపెట్టారు, మొదట ఉన్నదానికంటె ఎక్కువగా పోగు చేశారు, మోసం చేయడం అసాధ్యం లేదా వారి సొంత రిపోర్టులను వారే అబద్ధంగా చేసికొన్నవారైనా అయ్యుండాలి. ఎక్కువ రొట్టెలు, చేపలకొరకు సముద్రపు దరికి మరల పోగైనవారు, వాటిని విస్తరింపజేసింది మోసమని తప్పక అనుకోలేదు.

యేసు లోకంలోని తెలివైన నటన సూత్రధారి, అతి క్రూరుడైన నరుడు అని

అంగీకరించడంకంటే, ఆయన అద్భుతాలను వాస్తవాలుగా స్వీకరించడం సులభం. ఆయన బాధించేవాడని, మనుష్యుల నిరీక్షణలను పరిహాసం చేయువాడు లేదా ఆయన లోకంలో చాలా మోసగించబడిన నరుడు అని ఊహించడం అద్భుతాలకంటే నమ్మశక్యం కానిదై యుంటుంది.

అద్భుతం అసాధ్యం గనుక, జరగనిదానికి ఏ సాక్ష్యమును చెల్లదని హ్యూమ్ యొక్క రీజనింగ్ ఊహిస్తుంది. ఏదియెలాగున్నా, కేవలం ఒక నాస్తికుడో లేక ఆస్తికుడో ఆలాటి తలంపు కలిగియుండేవాడైనందున, హ్యూమ్ యొక్క రీజనింగ్ నాస్తికునో, ఆస్తికునో ఒప్పించేదై యుంటుంది.

వ్యతిరేకమైన నిరాశతోకూడిన హ్యూమ్ యొక్క స్వభావం ఆతని ఆలోచనపై ప్రభావాన్ని చూపుతూ, నిత్యము సందేహవాదిగా అతని చేస్తుంది. అలాటి ఆలోచనకు తప్పింప నొల్లపడని పర్యవసానం నిరాశ, కలత, నిరీక్షణ లేమియే, అతని వాదం కపటమైన ప్రయోజన "శూన్యమైన తత్వంచేత నిరర్థకమైంది" (కొలస్సీ. 2:8). హ్యూమ్ తన దీవెనలకు కృతజ్ఞతలు చెల్లించనివారిలో ఒకడుగా మిగిలిపోయి, "తన వాదములయందు వ్యర్థుడయ్యాడు, అతని అవివేక హృదయము అంధకారమయమయ్యింది" (రోమా 1:21). అతడు ఆత్మ వంచనకు తన సొంత యుక్తిచేతనే గురియై, నిరాశను వెదజల్లి దాని ఫలితాన్ని పొందాడు.

మానవ సాక్ష్యమును అద్భుతాలకు రుజువుగా నిరాకరించడం (అన్‌రీజనబుల్) తార్కిక జ్ఞానానికి విరుద్ధంగానూ, బలవంతంగా రుద్దబడినదిగానూ ఉంటుంది.

**"ప్రకృతిలో ఒకే విధము అనే విజ్ఞాన శాస్త్ర చట్టము అద్భుతాలను అసాధ్యం చేస్తుంది"**

అద్భుతాలను వ్యతిరేకించడానికి ఉపయోగించబడిన రెండవ ఆర్గ్యూమెంట్ – ప్రకృతిలో సమతూలన అనే విజ్ఞాన శాస్త్ర చట్టము– అంటే, ప్రకృతి ఎల్లప్పుడు దృఢమైన విధానంలో పని చేస్తూ – అద్భుతాలకు ఏ చోటు లేకుండ చేస్తుంది. మానవులకు అనుభవం అయ్యేది ఏదైనా ప్రకృతి సిద్ధమైనది కార్య కారణ సహితమైనది అయి ఉంటుంది. అందువల్ల, ప్రకృతి సిద్ధంకాని అనుభవం ఏదైనా అసాధ్యమేయని వాదింపబడింది.

ఏదియెలాగున్నా, ఒక వ్యక్తియొక్క అనుభవమంతా ప్రకృతి సిద్ధమైనదిగాను వివరింప దగినదిగాను ఉన్నదనే వాస్తవానికి, సార్వత్రిక అనుభవంకూడా అదే అయ్యుంటుందనే అర్థంకాదు. నేడు జరుగుతున్న సంభవాలకు వివరించగల కారణాలున్నట్టు శాస్త్రవేత్త సరిగ్గా గమనించవచ్చు; అలా గమనించినవాటిని ఆధారం చేసికొని, (తప్పుగా కావచ్చు) మానవతీతమైన సంభవాలు ఎన్నడు జరుగలేదనే తీర్మానానికి వచ్చియుండవచ్చు. అలా ఊహించడంవలన, అతడు తన క్రమమైన హద్దులను దాటి వెళ్లుతున్నాడు. ఇప్పుడేమి జరుగుతుందనే దాన్ని అతడు కరక్టుగా చెప్పవచ్చు, అయితే గతంలో ఏమి జరిగిందో తెలిసికొనడానికి అతనికి వీలులేదు. అతని తీర్మానమే అశాస్త్రీయం; విజ్ఞాన శాస్త్రాన్ని, అందులోని సూత్రాలను అధిగమించి పయనిస్తున్నాడు. భౌతికమైన దానిని విడిచి అభౌతికమైన, రుజువు చేయలేని ఊహా పరిధిలోనికి అతడు ప్రవేశించాడు. నేడు ప్రకృతిలో అద్భుతాలు లేవన్నంత మాత్రాన, చరిత్రలో అవి వాస్తవాలన్న విషయాన్ని అది వ్యతిరేకించదు. ప్రకృతి విజ్ఞానం కాదు, చరిత్ర విజ్ఞానం మాత్రమే ఈ అంశంపై

మాట్లాడగలదు. విజ్ఞాన శాస్త్ర అనుభవం కాల, స్థలాలకు పరిమితి అయినందువల్ల, అది ఎక్కడ ఎప్పుడు లేదో దాని విషయమై మాట్లాడడం విజ్ఞాన శాస్త్రానికి తగదు.

అద్భుతాలు లేవు అనే శాశ్వతపు శాసనాన్ని వారు జారీ చేసినప్పుడు, శాస్త్రవేత్తలు తమ హద్దులను దాటలేదని భావించినట్లయితే, పదార్థం యొక్క ఆరంభానికి, జీవం యొక్క ప్రారంభానికి, ప్రాణాల పరిణామం జరిగిందని చెప్పబడెడు వారి సిద్ధాంతానికి వివరణ లేకుండ వారి డాక్ట్రిన్ ఆఫ్ యూనిఫార్మిటీ వారిని విడిచి పోతుంది. ప్రకృతిలో యూనిఫార్మిటీ అనే సూత్రం అద్భుతాలను నిరోధించినట్టయితే, అది పదార్థ ప్రారంభాన్ని, ప్రాణం ఆరంభాన్ని, ప్రాణుల పరిణామాన్ని కూడా నిరోధిస్తుంది. బైబిల్లో ఉన్న దేనికంటెను, యాంత్రోపాయిడ్ ఏప్ మెదడు, మానవ మెదడుగా మార్పు చెందడం గొప్ప అద్భుతం తప్పక అయ్యుండి తీరాలి.

చాలినంత సాక్ష్యంలేదు అనేదాని మీద ఆధారపడిన వాదన ఎలా ఒప్పించ లేనిదై యుందో, అలాగే ప్రకృతిలోని సమతూలన ఒకప్పుడు అద్భుతాలు లేవు అనేదాన్ని పరిహరిస్తుంది.

### "నిజ దేవుని ఆరాధించనివారును, మరియు ఇతరులును చెప్పుకునే అద్భుతాలు మౌలికంగా బైబిలు చెప్పుకునేలాంటివే"

బైబిలు అద్భుతాలు నిజం కావని చెప్పడానికి చేసిన మూడవ ప్రధాన వాదం నిజదేవుని ఆరాధించనివారును, యితరులును చెప్పుకునే అద్భుతాలతో బైబిలు అద్భుతాలను జత చేసి వాటికి కళంకం చేకూర్చడమే. ఏదియెలాగున్నా, దొంగ నోట్లు, అసలైన నోట్లను గుర్తించడానికి సహాయపడినట్టే, నకిలీ అద్భుతాల యొక్క లక్షణాలను నిజమైన అద్భుతాలతో పోల్చి చూడవచ్చు. ఈ వ్యత్యాసాలను గమనించడంవలన, అద్భుతాలకు మోసాలకు మధ్యగల తేడాను తక్షణమే గుర్తించవచ్చు.

అద్భుతాలు అపోల్లోనియస్ అనే మొదటి శతాబ్దపు గారడీవానితో సంబంధం కలిగియున్నాయి; అయితే అతనికి ఆరోపింపబడిన దానిని ఒకడు పరిశీలించినప్పుడు, అది లోపమైనదిగా తేలిపోయింది. ఉన్న ఒకే రుజువు మొదటి శతాబ్దంనుండి కాదు, మూడవ శతాబ్దంనుండి వచ్చింది, అది కూడా ప్రత్యక్ష సాక్ష్యం కాదు పరోక్షం.

క్రీస్తు ప్రభువును హీనపరచడానికిగాను అపోల్లోనియస్ అనే లెజెండ్‌ను ఉపయోగించడంలో అత్యల్పమైన కారణం ఏదైనా ఉంటే, విమర్శకులు దానిని ఉపయోగించేవారే. బలపరచబడని అద్భుతములయొక్క రిపోర్టును దేవిడ్ హ్యూమ్ ఉపయోగించాడు – అయితే ఈ అద్భుతాలకు ఎవడును తన జీవిత కాలంలో సాక్ష్యమియ్యలేదు. ప్రభువైన యేసు యొక్క చర్యలకును, బోధలకును, సాక్ష్యులు తమ జీవితాల ద్వారా సాక్ష్యం పలికారు.

అద్భుతాలుగా చెప్పుకున్న కొన్ని ఇగ్నేషియస్ లయోలాకును, ఫ్రాన్సిస్ గ్జేవియర్‌కును సంబంధించినవి. అయితే చాలా సంవత్సరాల తరువాతను, ఆ మనుష్యులకు బహు దూరంనుండియు ఆ రిపోర్టులు వచ్చాయి. క్రీస్తుకు సంబంధించిన అద్భుతాల విషయం లోనైతే, ఆయన చేసినవాటిని కన్నులారా చూచిన జనుల తరమునుండే ఆ నిర్ధారణలు వచ్చాయి.

బైబిలు సంబంధంకాని అద్భుతాలను గూర్చి చెప్పుకునేవాటికి ఆధారంలేదు సరిగదా, అలా చెప్పబడిన అద్భుతాలకును బైబిలుకు సంబంధించిన వాటికిని భిన్నమైన అంతరార్థం కలిగియున్నాయి. యేసు చేసిన అద్భుతాలు ప్రాథమికంగా, ఆయనయందు నమ్మికయుంచ డానికి వీలుకలుగునట్లు ఉద్దేశింపబడినా, అవి మానవులకు ప్రయోజనకరంగా ఉన్నాయి. యేసు ఆకలిగొన్నవారికి ఆహారమిచ్చాడు, రోగులను బాగుచేశాడు, స్వజనులను పోగొట్టు కొన్నవారిని ఆదరించాడు. వీటికి భిన్నంగా, బైబిలేతర అద్భుతాలు సైమన్ మేగస్‌కు ఆరోపింపబడిన వాటిలో, రాతి కుక్కలను మొరుగునట్టును, శిలలు మాట్లాడేటట్టును చమత్కారం చేసినట్లు చెప్పబడింది. మేగస్ తన్ను తాను మేకగా చేసికున్నాడని, నిప్పులలో పొర్లాడని కూడా చెప్పబడింది.

బైబిలేతర అద్భుతాలుగా చెప్పుకున్న వాటిలోనున్న అంతరార్థము నీచస్థాయిలో ఉండడం మాత్రమేగాక, వాటిలో ఉన్న నేరైన ఉద్దేశం వ్యత్యాసమైనదైయుంది. బైబిలు అద్భుతాలయొక్క ప్రాథమిక ఉద్దేశం విశ్వాసాన్ని కలిగించేదైయుండగా, బైబిలేతర అద్భుతాలు తమ మతాన్ని అంతకుముందుగానే అంగీకరించిన వారిమధ్య జరిగినట్టు చెప్పబడింది. అద్భుతాలుగా ఊహించబడినవి అనుబంధాలేగాని, వారి మతం యొక్క రుజువులు కావు.

వాస్తవంగా బైబిలు అద్భుతాలపై చెప్పబడిన ఆక్షేపణలకు బలం లేకపోగా, ఒప్పించ లేనివైయున్నాయి.

## బైబిలు అద్భుతాలను అంగీకరించడానికి ఆధారం

బైబిలు అద్భుతాలు వాస్తవమని చెప్పుకొనడానికి కనీసం నాల్గు సత్యాలు సపోర్టు చేస్తాయి: (1) అద్భుతాలను గూర్చి తెలియజేసే గ్రంథం పూర్ణంగా నమ్మదగినది, (2) బైబిలు అద్భుతాలకు అనుకరణ చిహ్నాలు లేవు, (3) యేసు యొక్క సమకాలిక శత్రువులుగాని, తరువాత నాస్తికులుగాని ఆయన అద్భుతాలను సందేహింపలేదు, మరియు (4) యేసు జీవితాన్ని వివరించడానికి అద్భుతాలు అవసరం.

### అద్భుతాలను గూర్చి తెలియజేసే గ్రంథం పూర్ణంగా నమ్మదగినది

బైబిలు లోకంలో ఉత్తమమైన గ్రంథమని (చరిత్ర, పురావస్తు శాస్త్రము, ముఖ్యముకాని సూచక విషయాలు లేక పూర్వగాథలు, రచయితల పాత్రలు, రచనల ఫలితాలువంటి) అనేక పంక్తులతో కూడిన రుజువు నిర్ణయిస్తుంది. బైబిలు నమ్మదగని గ్రంథమైయున్నట్టయితే, మానవాతీత సంఘటనలను కట్టుకథలుగా భావించి మంచి జ్ఞానం వదిలేసేదే. దానికి భిన్నంగా, నిస్సందేహంగా బైబిలు చాలా నమ్మదగిన గ్రంథమైన యెడల దాని అద్భుత గాథలను ఉత్తమ యోచన అంగీకరిస్తుంది. నమ్మదగినదిగా బైబిలును ప్రక్కన పెట్టడానికి వీలులేనట్టయితే అప్పుడు, న్యాయ సమ్మతంగా దాని అద్భుతాలను నిరాకరింప వీలుపడదు. గనుక, తాను తెలియజేసే అద్భుతాల వాస్తవికతకు బైబిలు యొక్క నమ్మదగిన తనం బలమైన రుజువుగా నిలుస్తుంది.

## బైబిలు అద్భుతాలకు నకిలీ చిహ్నాలు లేవు

బైబిలు అద్భుతాల చారిత్రకతను అంగీకరించడానికి రెండవ బలమైన కారణము, వాటికి ఏ విధమైన అనుకరణ చిహ్నాలు లేకపోవడమే. మోసగాడు సాధ్యమైనంత ఎక్కువ ప్రచారమవ్వడానికి ప్రయత్నిస్తాడు, కాని కొన్ని సార్లు తన కార్యములకు ప్రచారమివ్వ కూడదని యేసు వింతగా ఆజ్ఞాపించాడు. ఆలోచన లేని మూకయొక్క తత్వం ఆయన దేవత్వాన్ని చూడక కేవలం ఒక అద్భుతాలు చేయువానినే చూస్తుంది గనుక ఆయన దాన్ని నివారించాలని అలా చేశాడు. ప్రచారాన్ని ఆరికట్టడంలో ఆయనకున్న కారణ మేదైయున్నా, ఒక మోసగాడు మాత్రం తప్పక ఆ పని చేసి యుండేవాడు కాదు.

పైగా, అద్భుతాల విలువను పెంచుకొనడానికి మోసగాడైతే తనకున్న శక్తినంతటిని వినియోగించుకునేవాడే. ఆ రెండు విలువలను బాగుగా ఎరిగిన వినయముగల నజరేయుడగు ఆ వడ్రంగి, అద్భుతముల యొక్క గొప్పతనాన్ని లెక్కించ లేదు. ఆయన దేవత్వాన్ని గూర్చి ఒప్పుకోనివారికి, అద్భుతాలు కేవలం వ్యర్థ ప్రయాసమై యుంటాయి. అద్భుతాలు వాటికి అవే అంతమై యుండడానికి ఆయన అనుమతించలేదు. మోసగాడెవడు అద్భుతాలు చేయగల తన శక్తిని తక్కువ చేసికోడు.

బాప్తిస్మమిచ్చు యోహాను ఏ అద్భుతములు చేసినట్టు ఆరోపింపబడలేదు అంటే, సువార్త లేఖకులు కేవలం కట్టుకథలను వర్ణించగోరిన ఆవేశపరులు కాదని చూపుతుంది. దానికితోడు, తన బహిరంగ పరిచర్యకు ముందు యేసు ఎలాటి అద్భుతాలను కావించ లేదనే వాస్తవం, వారు చరిత్ర సంభవాలను వ్రాస్తున్నారే తప్ప కథలను కల్పించ లేదని సూచిస్తుంది. పైగా, చనిపోయిన వారిని బ్రతికించిన కొన్ని సంఘటనలనే దాఖలు చేశారనేది ఆ రచయితలు ఆవేశపరులుకాదని సూచిస్తుంది. రాజైన హేరోదుకొరకు అద్భుతాలను ప్రదర్శించ యేసు నిరాకరించినది, గారడీవాడైన సీమోను చేయగలిగినదానికి వ్యతిరేకంగా ఉంది.

సువార్తలు అనుకరణ చిహ్నాలు కలిగియుండడానికి బదులు, దానికి వ్యతిరేకంగా ఉన్నది నిజం. ఫ్రెంచ్ హేతువాదియైన జోసఫ్ రేనన్ సువార్తలు అంతరంగ అధికార పూర్వకమైన చిహ్నాలు కలిగియున్నాయని, బాహ్య సాక్ష్యము ప్రధాన వాస్తవాలను స్థిరపరుస్తుందని అన్నాడు.

## యేసు శత్రువులు ఆయన అద్భుతాలను అనుమానించలేదు

సువార్త అద్భుతాలు వాస్తవం అనే దానికి బలమైన మూడవ రుజువు యేసు యొక్క సమకాలిక శత్రువులుగాని, తరువాత వచ్చిన నాస్తికులుగాని ఆయన అద్భుతాలను కాదనలేరు అనేది. వారిలో ఎక్కువమంది యేసు యొక్క దేవత్వంమీద నమ్మికలేనివారు, కాని ఆయన అద్భుతాలను ప్రశ్నించిన వారున్నట్టు ఏ రికార్డులోను ఎవడును కన్పించడు.

యేసు లాజరును సమాధిలోనుండి లేపినట్టును, యింకా యితర అద్భుతాలు ఆయన చేసినట్టును పరిసయ్యులు గుర్తించారు. వారిలా అన్నారు, "కాబట్టి ప్రధానయాజకులును పరిసయ్యులును మహాసభను సమకూర్చి–మనమేమి చేయుచున్నాము? ఈ మనుష్యుడు

అనేకమైన సూచక క్రియలు చేయుచున్నాడే. మనమాయనను ఈలాగు చూచుచు ఊరకుండినయెడల అందరు ఆయనయందు విశ్వాస ముంచెదరు; అప్పుడు రోమీయులు వచ్చి మన స్థలమును మన జనమును ఆక్రమించుకొందురని చెప్పిరి" (యోహాను 11:47, 48). వారు ఏ చిన్న సందేహాన్ని కలిగియున్నా, వారు లాజరు యింటికి వెళ్లడానికి ఒకటి, లేక రెండు మైళ్లు మాత్రమే ప్రయాణం చేయవలసి యుంటుంది. లాజరు బ్రతికింపబడ్డాడనేదాన్ని కాదనడానికి బదులు, లాజరును చంపి ఉన్న రుజువును నాశనం చేయడానికి వారు మంతనాలు జరిపారు.

యేసునందు అద్భుత శక్తులు పని చేశాయని రాజైన హేరోదు అంతిప నమ్మడం మాత్రమేగాక (మత్తయి 14:2), వ్యక్తిగతంగా తానే వాటిని తిలకించాలని వాంఛించాడు (లూకా 23:8). యేసు మోసగాడుకాడని ఇస్కరియోతు యూదాయే సాక్ష్యమిచ్చాడు (మత్తయి 27:3, 4). తీర్పులో యేసు నిలిచినప్పుడు, ఆయన మీద నేరం మోపినవారు దోషభరితమైన తీర్పు ఆయన మీదికి తేవాలని చూచారు. అనేకులైన అబద్ధ సాక్షులను ఏర్పాటు చేసికొన్నారు (మత్తయి 26:60; మార్కు 14:55, 56), కాని యేసు యొక్క అద్భుతాలు అసత్యములని అనగలిగిన వాడెవ్వడూ లేడు.

పెంతెకొస్తు దినాన పేతురు వేలకొలదిమంది ప్రజలతో మాట్లాడాడు, వారిలో యేసును సిలువవేసిన వారుకూడా ఉన్నారు. యేసు "అద్భుతములను మహత్కార్యాములను సూచక క్రియలను మీ మధ్యను ..., ... మీకు కనపరచెను; ఇది మీరే యెరుగుదురు" అని పేతురు ఏ వివాదం లేకుండ ప్రకటించాడు (అపొ. 2:22). నిస్సహాయుడైన కుంటివానిని బాగుచేసిన విషయములో, "వారిచేత ప్రసిద్ధమైన సూచక క్రియ చేయబడియున్నది ... అది జరుగలేదని చెప్పజాలము" అని క్రైస్తవ్యాన్ని ద్వేషించినవారు అంగీకరించారు (అపొ. 4:16). కపటాలను చేయనెరిగిన గారడీవాడైన సీమోను, ఫిలిప్పు చేసిన "సూచక క్రియలను గొప్ప అద్భుతములను చూచి" (అపొ. 8:13) ఒప్పింపబడినవాడై ఆశ్చర్యపడ్డాడు.

యేసు యొక్క సమకాలికులైన శత్రువులే గాక, తరువాత అవిశ్వాసులు కూడా ఆయన అద్భుతాలను అంగీకరించారు. టాల్ముడ్‌లో యూదుల రబ్బీలు వ్రాస్తూ, యేసు అద్భుతాలు నిజమైనవని అంగీకరించి, వాటిని గారడీకిగాని లేదా "గౌరవనీయమైన యెహోవా నామ శక్తికి" వారు ఆరోపించారు.

క్రైస్తవ్యంలోని తప్పులకొరకు వేటాడుతున్న అవిశ్వాసులైన అన్యజనులు కూడా, సువార్త అద్భుతముల మీద విరుచుకుపడలేదు. రెండవ శతాబ్దంలో, సెల్సస్ అనే వ్యక్తి యేసు యొక్క మతానికి వ్యతిరేకంగా వ్రాశాడుగాని, ఆయన అద్భుతాలను ఒక్కసారి కూడా ప్రశ్నించిన వాడు కాదు. వాటిని అతడు గారడీకి ఆరోపించాడు, క్రీస్తు వాటిని ఐగుప్తులో నేర్చుకొన్నాడని అతడన్నాడు. క్రీ.శ. రమారమి 270 ప్రాంతంలో, పోర్ఫిరీ అనే ఒక దిట్టమైన వ్యతిరేకి, క్రైస్తవ్యాన్ని లయపరచబూనాడు. క్రొత్త నిబంధనతో అతనికి పరిచయమున్నట్టు అతని రచనలు చూపుతున్నాయి, కాని ఒక్కసారి కూడా అద్భుతాలను అతడు కాదన్నవాడు కాడు. క్రీ.శ. 303లో, బితునియాకు అధిపతిగానుండిన హిరాక్లెస్, క్రొత్త నిబంధనలో అంతరంగ లోపాలకొరకును పరస్పర విరుద్ధాలకొరకును చూచాడు. దానికి ప్రతిఫలంగా వ్రాయబడిన అతని రచనలో అద్భుతాలను కాదన్నట్టు ఎక్కడను

కన్పించదు. (విశ్వాస భ్రష్టుడైన) జూలియస్ అనే చక్రవర్తి, క్రైస్తవ్యాన్ని వ్రేళ్లతో పెల్లగించడానికి అతనికి ఉన్న శక్తినంతటిని వినియోగించుకున్నాడు. క్రీ.శ. 361లో, యేసు మతాన్ని తన రచనలో కూడా వ్యతిరేకించబూనాడు. అద్భుతాల్లో దేనిని అతడు కాదనలేదు సరిగదా, యేసు జనులను బాగుచేశాడని, దయ్యాలను వెళ్లగొట్టాడని, నీటిమీద నడిచాడని, అతడు అంగీకరించాడు.

యేసు యొక్క మతాన్ని బలపరచే దానిలో ఏ చిన్న మోసం కన్పించినా, యూదుల్లోనేమి, అన్యజనులలోనేమి ఉన్న అవిశ్వాసులు ఏ కొంచెం మోసమున్నట్టు కనుగొన్నా, వారు దానిని వెలికి ప్రదర్శించడానికి ఆతురత పడియుండేవారే. ఆ విమర్శకులు ఆయన అద్భుతాలకు వ్యతిరేకంగా ఏమియు చేయలేనివారై మౌనులైయున్నారనేది వాటికి (అద్భుతాలకు) బలమైన రుజువునైయుంది.

### యేసు జీవితాన్ని వివరించడానికి అద్భుతములు అవసరమైయున్నాయి

బైబిలు అద్భుతాలు వాస్తవమైనవని అంగీకరించడానికి నాల్గవ బలమైన కారణం, కేవలం ప్రకృతి సిద్ధమైన ఊహలతో యేసు జీవితం వివరింపబడలేదు. యేసు జీవితంలో ప్రకృతి సిద్ధమైన వాటినుండి అద్భుతాలను వేరుచేయడానికి కొందరు ప్రయత్నించారు, కాని విజయం సాధించలేకపోయారు. సంఘీభావం కలిగిన సంపూర్ణతలో ఆ రెండును మిశ్రమం చేయబడ్డాయి. ఏ ఒక్కటికూడా మరియొకటిలేకుండ సద్భావనను కలిగించవు.

తన అద్భుత శక్తికి తన వ్యతిరేకులు కనుపరచిన ప్రతిక్రియ యేసు జీవితంలో కొంత భాగమైయుంది. ఆయన అపవిత్రాత్మలను వెళ్లగొట్టకుండినయెడల, ఆయనపట్ల వారి ప్రతి స్పందన గ్రహించడానికి వీలులేకుండా ఉండేదే.

జ్వరముతో పడియున్న ఒక స్త్రీని యేసు ముట్టి జ్వరమును పోగొట్టిన తక్షణమే ఆమె ఆయనకు పరిచర్య చేసింది. ప్రకృతి సిద్ధమైన దానితో అద్భుతమైనది జతకూడింది.

గొప్ప జన సమూహాలు ఆయనను వెంబడించాయి. జనసమూహాలపై ఆయన ప్రభావము అద్భుతాలతో కూడిందని అర్థం చేసికోవచ్చు, కాని అలాటి ఆకర్షణీయమైన శక్తి లేకుండ అలాటిది సమస్యగా మిగిలిపోతుంది. మరియు లోకంలోని అతి శ్రేష్ఠుడైన వ్యక్తి మోసగాడుగా చిత్రింపబడియుండేవాడే.

యేసు పరిచర్యలో ఒక ప్రాముఖ్యమైన భాగము తన అపొస్తలులకు ఆయనయందున్న విశ్వాసము. ఆయన కేవలం ప్రగల్భములు పలికేవాడు మాత్రమే అయ్యున్నట్టయితే, వారి విశ్వాసానికి వివరణ ఉండేదే కాదు, ఎందుకంటే, అట్టి సందర్భంలో ఆ వ్యాపారపు రహస్యాలను మాత్రమే వారికి బోధించేవాడే. ఆయనను మూడు సంవత్సరాలు వెంబడించిన తరువాత, ఆయన అద్భుతాలు నిజమైనవని వారు నమ్మారు.

## ముగింపు

అన్నింటికంటె గొప్ప అద్భుతమైన, యేసు క్రీస్తు యొక్క పునరుత్థానపు చర్చలేకుండ బైబిలు అద్భుతాల చర్చ న్యాయ సమ్మతంగా సంపూర్ణము కాదు. ఆ అద్భుతం మీద

పాఠం దీని తరువాత వస్తుంది. దానిని జాగ్రత్తగాను, ప్రార్థనా పూర్వకంగాను దయతో ఆలోచించండి.

సూచనలు

[1]David Hume, *An Enquiry Concerning the Human Understanding, and an Enquiry Concerning the Principles of Morals*, ed. L. A. Selby-Bigge (Oxford: Clarendon Press, 1894), 120. [2]Ibid., 127. [3]Ibid., 127-28. [4]Ibid., 128-29. [5]Ibid., 115-16.

# అతి గొప్ప అద్భుతం: యేసు పునరుత్థానం

ఒక దృక్పథంనుండి చూస్తే, ఒక అద్భుతం మరొక అద్భుతం కంటె కఠినమైంది, ఇంకొకటి మరొక దానికంటె తేలికైనది. ప్రతి ఒక్క దానికిని మానవాతీత శక్తి అవసరం. ఏదియెలాగున్నా, మరొక దృష్టినుండి చూస్తే, బైబిల్లో దాఖలు చేయబడ్డ అద్భుతాలన్నిటికంటె యేసు దేహము యొక్క పునరుత్థాన ప్రభావం అతి గొప్పది, ఆయనపై మరణమునకు ఆధిపత్యం మరెన్నడూ లేదు.[1] యేసు మృతులలోనుండి లేచాడన్న అద్భుతాన్ని ఆధారాలతో నిరూపించగలిగినట్లయితే, తక్కిన బైబిలు అద్భుతాలన్నీ నమ్మదగినవిగా ఉంటాయి. అందువలన, యేసు యొక్క పునరుత్థాన ఫలితాలు ఎంతటి ప్రాముఖ్యము, ప్రభావముగలవై ఉన్నాయంటే పునరుత్థానం నిజమని రుజువు చేయబడడమా లేక తప్పుగా తీర్చబడడమా అనే దానిమీద మిగిలిన బైబిలు అద్భుతాలన్నీ నమ్మదగినవో కావో తేలిపోతుంది. గనుక, మూడవ దినమున యేసు దేహానికి ఏమి సంభవించిందో అనే ప్రత్యేకమైన పఠనం బైబిలు అద్భుతాలను నిరూపించడమో లేక తప్పుగా కొట్టివేయడమో అనే సాధారణమైన సరియైన మార్గమైయుంటుంది.

## యేసు పునరుత్థానం కానట్లయితే

ఆయన లేపబడనట్లయితే, యేసు దేహం ఏమైయుంటుందో చూపడానికి ఆరు వివరణలకు అవకాశమున్నట్లు ఒక సర్వే చూపుతుంది.

(1) **దేహము యేసు శిష్యులచే దొంగిలింపబడింది.** యేసు దేహము ఆయన శిష్యులచే దొంగిలింపబడిందనేది అవిశ్వాసుల మొదటి సిద్ధాంతమైయుంది. ఈ సిద్ధాంతాన్ని సమాధి వద్ద కావలియందుండిన సైనికులకు, యూదులు ప్రధాన యాజకులు ప్రచారం కావించారు (మత్తయి 28:1–15 చూడు). ఆ సిద్ధాంతం కావలి కాయు సైనికులలో ప్రతివాడు నిద్రపోయాడని ఊహిస్తుంది, అయినా వారు నిద్రించినప్పుడు ఏమి జరిగిందో వారిలో ప్రతివాడును సాక్ష్యమివ్వ గలిగాడట! పైగా, సంగ్రహ బుద్ధులైన ఆ శిష్యులు సమాధి నారబట్టలన్నిటిని తొలిగించి వాటిని ఒక చోటపెట్టి, ఆయన తలకు చుట్టబడిన దానిని తీసిచుట్టి ఖాళీ సమాధిలో మరొక చోట పెట్టారని ఊహిస్తుంది. నమ్మకస్థులై ఉండుడని ప్రజలను అర్థించిన శిష్యులను ఈ సిద్ధాంతం మోసగాండ్రనుగా చేస్తుంది.

(2) **మూర్ఛిల్లిన సిద్ధాంతం.** యేసు నిజంగా ఎన్నడూ చనిపోలేదు, కేవలం మూర్ఛిల్లాడని రెండవ సిద్ధాంతమంటుంది. అప్పుడు, పునరుజ్జీవింపబడి, మృతులలోనుండి తాను లేచినట్లు ప్రజలకు చెప్పుకున్నాడు. సిలువమీద నిటారుగా నిలబెట్టబడిన స్థితిలో ఆరు గంటలసేపు అతి కఠినమైన పరీక్షను సహించి, సైనికుని బల్లెముతో పొడవబడిన మీదట, మూడు దినాలు ముద్ర వేయబడిన సమాధిలో ఉంచబడినప్పుడు కూడా యేసు

సజీవంగానే బ్రతికియున్నాడని ఈ సిద్ధాంతమంటుంది. గాయపరచబడి రక్తం కారుతున్న యేసు దేహం పోషణ లేకుండగనే, తాను మూర్ఛిల్లిన స్థితిలోనుండి పునర్జీవింపబడినవాడై, సమాధి వస్త్రాల కట్టును, తలకు కట్టిన కట్టును తీసివేసి, "ఎంతో పెద్ద" బండను (మార్కు 16:4) పొర్లించుకొని, కావలివారిని భ్రమపరచి, ఎమ్మాయికి పదిహేను మైళ్లు నడిచిపోయి తిరిగి వచ్చాడని ఈ సిద్ధాంతం ఊహిస్తుంది.

వాస్తవంగా, యేసు మరణాన్ని శతాధిపతి ప్రమాణీకరించేవరకు పిలాతు ఆ దేహాన్ని బయట పెట్టలేదు. పైగా, యేసు నిజంగా మృతి పొందాడని యూదులు నమ్మారు.

(3) **దేహము శత్రువులచే దొంగిలింపబడింది.** యేసు దేహము శత్రువులచే దొంగిలింపబడిందని మూడవ సిద్ధాంతం ఉద్ఘాటిస్తుంది. ఇది నిజమే అయ్యున్నట్టయితే, క్రైస్తవ్యం ఎన్నడో లేకుండ పోయి ఉండేదే. యేసు శత్రువులు ఆయన మృత దేహాన్ని కేవలం ప్రదర్శించి క్రొత్త మతానికి చావుదెబ్బ కొట్టియుండేవారే.

(4) **ఏదో విని చూచినట్టు భ్రమించడం.** యేసును తిరిగి చూడాలని యేసు శిష్యులు ఎంతగా కోరారంటే, వారు ఆయనను చూచినట్టు కేవలం భ్రమించారని ఎక్కువమంది అవిశ్వాసులచే అంగీకరింపబడ్డ నాల్గవ సిద్ధాంతం అంటుంది. దానికి భిన్నంగా, ఆయన శిష్యులు తిరిగి ఆయనను చూడాలని ఎదురు చూడలేదు. వారు మొదటిగా విన్నప్పుడు, పునరుత్థానపు కథను నమ్మలేదు. వాస్తవానికి మొదటి సందేహ వాదులు వారే. సందేహించే స్థితిలో ఉన్న వ్యక్తి ఏదో విని చూచినట్టు భ్రమించే దానికి లోనుకాదు, అయితే సందేహ వాదంలో వారు యథార్థంగా ఉన్నారు. పైగా, అలాటి ఊహకు శిష్యులు బలియయ్యారంటే, పలు వాస్తవాలు వివరణ లేకుండా ఉంటాయి. ఏదో విని చూచినట్టు భ్రమించారన్న సిద్ధాంతం ఖాళీ సమాధికి కారణం యివ్వలేదు. సరస్సు తీరాన రొట్టెను చేపను తిన్న సంఘటను వివరించలేదు. లేక అయిదు వందల మందికి అలాటి భ్రమయే ఎందుకు కలిగియుంటుంది? అది చాలదన్నట్టు, రెండునెలల లోపుగానే మూడు వేలమంది విశ్వాసులు ఎలా అవ్వగలిగారో లేక యేసు యొక్క ప్రత్యక్షతలు నిలిచిపోయినా, ఆయన పునరుత్థానమందలి విశ్వాసం స్థిరంగా నిలిచిపోయింది.

(5) **మానసిక పునరుత్థానం.** యేసు దేహం చనిపోయే ఉంది, కాని ఆయన శిష్యులు యేసును తమ మనస్సులో నిలుపుకుని, ఆయన ఉపదేశాల ప్రకారం జీవించారు, వారికి యేసు యింకా జీవిస్తున్నట్టే, ఈ విధంగా మానవ హృదయాల్లో యేసు నిలిచియుండేలా ఆయన లేచాడని వారు మాట్లాడగలిగారు. వేరే విధంగా చెప్పాలంటే, ఈ సిద్ధాంతం ప్రకారం, పునరుత్థానమనేది కేవలం మానసికమయ్యిందే. ఏదియెలాగున్నా, ఈ సిద్ధాంతం ఖాళీ సమాధికి సమాధానం చెప్పలేదు. ఓదార్పు పొందనొల్లని శిష్యులు క్రీస్తుకొరకు ధైర్యంగా హతసాక్షులుగా మారిపోయి, పునరుత్థానుడైన క్రీస్తును తాము చేతులతో తాకి చూచామని చెప్పారు.

(6) **ఆత్మ యొక్క వస్తు సంబంధమైన దర్శనం.** మానసిక పునరుత్థాన సిద్ధాంతానికి బదులుగా ఆయన దేహం లేవకపోయినా, శిష్యులు మహిమ కలిగిన యేసు ఆత్మను నిజంగా చూచారని ఈ సిద్ధాంతం చెప్పుతుంది. ఈ సిద్ధాంతం ఎందుకు కల్పించ బడిందంటే, అవిశ్వాసులైన శిష్యులు పునరుత్థానమందు స్థిరమైన విశ్వాసులుగా త్వరలో

ఎందుకు మారిపోయారో వివరించడానికే.

ఏదియెలాగున్నా, ఈ సిద్ధాంతంలోని బలహీనత ఏమంటే ఒక అద్భుతం స్థానంలో మరొక దానిని అది నిలుపుతుంది: శరీర పునరుత్థానం నమ్మడం కష్టమైనప్పుడు, ఆత్మ దృశ్యమయ్యిందని నమ్మడంకూడా కష్టమే ఔతుంది. పైగా, సమాధి ఎలా ఖాళీ అయ్యిందో ఈ సిద్ధాంతం వివరించలేదు. పైగా తన దేహాన్ని యేసు తాకి చూడనిచ్చాడు, మరియు ఆయన కేవలం ఆత్మ కాదని నిరూపించుకొనడానికి ఆయన తన శిష్యులతో భోజనం చేశాడు.

## యేసు శరీర పునరుత్థానానికి రుజువులు

యేసు దేహము మూడవ దినమున మృతులలోనుండి లేచింది అనే తీర్మానానికి కనీసం ఎనిమిది వరుసల సాక్ష్యము ఉంది: (1) తెరువబడిన సమాధి, (2) ఖాళీ చేయబడిన సమాధి, (3) శవముమీద కప్పబడిన గుడ్డ, (4) మడిచి పెట్టబడిన తలకట్టు, (5) కన్నులారా చూచిన సాక్షులు (6) క్రొత్త నిబంధనకు నమ్మదగిన తనం, (7) క్రైస్తవ్యం యొక్క ఉనికి, మరియు (8) జ్ఞాపకార్థ చిహ్నాలు.

(1) **తెరువబడిన సమాధి.** సమాధి ముఖ ద్వారాన ఎంతో పెద్ద రాయి పొర్లింపబడి, సమాధి మీద ముద్ర వేసియుండగా, సమాధి ఎలా తెరువబడింది అనే ప్రశ్నను ఆలోచించాలి. రోమీయులు తప్పక ఆ సమాధిని తెరువలేదు, అది తెరువబడకుండా వారు అక్కడ కావలివారిని నిలిపారు. యూదులు తప్పక ఆ సమాధిని తెరువలేదు, ఎందుకంటే దానిలో ఎవరు చొరబడకుండా భద్రపరచడానికి విన్నపం చేసికొన్నది వారే. శిష్యులు తప్పక సమాధిని తెరువలేదు, ఎందుకంటే వారు కావలివారిని ఎదురించలేరు, వారికలాంటి స్వభావంకూడా లేదు. ఎలాగో మొత్తానికి సమాధి మాత్రం తెరువబడియుంది. మత్తయి సువార్త తెలుపుతున్నట్టు, దేవదూత ఆ రాతిని పొర్లించి యుండకపోయినట్టయితే, సమాధిని ఎవరు తెరిచారు అనే ప్రశ్నకు జవాబు లేకుండానే పోయేది.

(2) **ఖాళీ చేయబడిన సమాధి.** ఆ గొప్ప రాయి ఎలా పొర్లింపబడింది అనే సమస్యను ఆలోచించడం మాత్రమేగాక, సమాధి ఎలా ఖాళీ అయ్యింది అనేది మరొక ప్రాముఖ్యమైన విషయమైయుంది. శవాన్ని తొలిగించడానికి రోమా కావలివారు ఎందుకు కోరియుంటారో అనేదానికి కారణాన్ని ఎవడు ఊహించ లేడు. ఆ శరీరం సమాధిలోనే ఉండేలా చూడాలనేది యూదుల కోర్కెయైయుంది. యేసు దేహాన్ని సమాధిలో పెట్టినవారు ఆయన శిష్యులే; అక్కడే దాన్ని ఉంచాలని వారు కోరుకున్నారు వారు ఒక వేళ దేహాన్ని తొలిగించాలని కోరుకునియున్నా, కావలివారిని వారు భ్రమపరచ గలిగేవారు కారు. దైవికమైన శక్తిని బట్టి యేసు లేచి, సమాధి వెలుపలికి నడిచి వెళ్లకపోతే, సమాధి ఎలా ఖాళీ అయ్యింది అనే ప్రశ్నకు జవాబు లేదు.

(3) **శవముమీద కప్పబడిన బట్ట.** సమాధిలోని శవాన్ని కప్పడానికి ఒక ధనవంతునిచే కొనబడ్డ సన్నని నారవస్త్రం (ఒక విలువైన ఇండియన్ క్లాత్) సమాధిలో విడిచి పెట్టబడింది. సమాధి దొంగలు ఆ శరీరాన్ని తీసికొని వెళ్లియున్నట్టయితే, ఖరీదైన ఆ సన్నపు నార

వస్త్రం వారు కావాలనుకునే వారే. రహస్యంగా, కావలివారిని తప్పించు కొనడాన్ని సాధించి, రాతిని పొర్లించి, శిష్యులే దేహాన్ని దొంగిలించి ఉన్నట్టయితే, యేసు దేహానికి చుట్టిన శవ వస్త్రాన్ని ఆయన దేహంనుండి తొలిగించునంత సమయం ఎందుకు తీసికొని యుంటారు? యేసు తానే సమాధి వస్త్రాలను తొలగించు కొనకపోయినట్టయితే, అది సమాధిలోనే ఎందుకు విడిచిపెట్టబడిందో అనేది మర్మంగానే మిగిలిపోయేది.

(4) **మడిచి పెట్టబడిన తలకట్టు.** శవానికి కప్పిన వస్త్రంతో కాక, తలకట్టు ఖాళీ సమాధిలో ప్రత్యేకమైన ఒక స్థలంలో చుట్టిపెట్టబడింది. తలకు కట్టిన గుడ్డను తొలగించిన వారు ఎవరైయున్నా, త్వరపడినవాడు కాదు సరిగదా, అతడు నిదానంగా చేసాడు. సమాధి దొంగలు, శిష్యులైనా కాకపోయినా, తలకట్టును ఊడదీసే సమయాన్ని తీసికొని యుండేవారుకారు; ఒకవేళ వారు తీసికొన్నారే అనుకో, తొందర పాటుగాను అజాగ్రత్తగాను దాన్ని పడవేసియుండేవారే. యేసే కావాలని దాన్ని తొలగించి, తలకట్టును మడిచి, దాని స్థలంలో ఉంచియుండకపోతే, అప్పుడు అది ఎందుకు ప్రత్యేకంగా ఉంది, మడిచి పెట్టబడింది అనేది తెలియక పోయి ఉండేదే.

(5) **కన్నులారా చూచిన సాక్ష్యం.** క్రీస్తు మృతులలోనుండి లేచిన తరువాత అపొస్తలులు ఆయనతో తిని త్రాగినట్టును, ఆయనను తమ కన్నులారా చూచినట్టును, ఆయన మాట్లాడగా విన్నట్టును, ఆయనను చేతులతో తాకి చూచినట్టును చెప్పుకున్నారు. లోకంలో అతి శ్రేష్ఠుడైన వ్యక్తిచేత వారు మోసగింపబడియైనా ఉండాలి, లేదా కథను అల్లడానికి వారు కుట్ర పన్నియైనా ఉండాలి. గాయపడిన ఆయన చేతులను ప్రక్కను తాకి చూచి ఉన్నట్టయితే, ఆయన మాట్లాడగా వారు విన్నట్టయితే, వారు మోసగింపబడే వారుకాదు. మరోవైపు, వారు అబద్ధాన్ని కల్పించియున్నట్టయితే, వారికి వచ్చే ఒకే ఫలితము బాధింపబడెడు మనస్సాక్షి మాత్రమే. తమ విశ్వాసాన్ని బట్టి భౌతికమైన లేమిని అనుభవించారు, కఠినంగా బాధింపబడ్డారు. వారు నిలువతగిన నివాసములు లేనివారై, దూషింపబడ్డారు, హింసింపబడ్డారు, ఎగతాళి చేయబడ్డారు కూడా. నిజంగా, లోకానికి పెంటగా, అందరికి మురికిగాను, క్రీస్తు నిమిత్తము వెర్రివారుగాను ఎంచబడ్డారు (1 కొరింథీ. 4:10-13). సత్యం పలుకుడని వారే అర్థించేటప్పుడు, వారు అసత్యులని కొన్ని సిద్ధాంతాలు మనలను నమ్మమంటాయి. తమ సాక్ష్యములో అపొస్తలులు మోసపోయినవారో, యథార్థతలేనివారో కానందున, మిగిలిన ఒకే మార్గం వారు సత్యం చెప్పారనేదే. యేసు యొక్క శరీర పునరుత్థానానికి అపొస్తలులు కన్నులారా చూచిన సాక్ష్యం బలమైన రుజువైయుంది.

(6) **క్రొత్త నిబంధన యొక్క విశ్వసనీయత.** క్రొత్త నిబంధనగా కూర్చబడిన వ్రాత పూర్వకమైన ప్రతులు క్రీస్తు శరీర పునరుత్థానాన్ని గూర్చి సాక్ష్యమిస్తున్నాయి. ఆధారపడ దగిన చరిత్ర పుస్తకాలుగా అంగీకరింపబడిన ఈ రచనలను తేలికగా ఆలోచింప వీలుపడదు. శరీర పునరుత్థానము కట్టుకథయై ఉన్నట్టయితే, ఈ రచనలే బలమైన రుజువులుగా ఉన్నందున, అవి వివరణ లేకుండానే నిలిచిపోతాయి. సత్యమని రుజువు చేయబడిన, నమ్మకత్వాన్ని వహిస్తున్న ఈ యిరవై ఏడు రచనలు, లోకంలోని మహా గొప్ప వంచనతో కూడి ఉన్నాయనడం మంచిది కాదు. పునరుత్థానం వట్టిదైతే, ఈ

యిరవైయేడు రచనలు నమ్మకాన్ని ఎలా చూరగొంటున్నాయనేది జవాబులేని ప్రశ్నగా మిగిలిపోయేది.

(7) **క్రైస్తవ్యం యొక్క ఉనికి.** యేసు యొక్క పునరుత్థానము నిజమైయున్నట్టయితే, క్రైస్తవ్యం యొక్క జన్మ, అభివృద్ధి తేలికగా వివరించబడుతుంది. దాని నాయకుడే శవంగా మిగిలియుంటే, ఏదియెలాగున్నా, క్రీస్తు యొక్క దేహము సమాధిలోనుండి పునరుత్థాన మయ్యింది అనేదాన్ని ఆధారంగా తీసుకొని ఒకే ఒక మతాన్ని కోట్లకొలది మంది ఎందుకు అవలంభిస్తున్నారో వింతగా ఉంటుంది. పునరుత్థానం లేకుంటే, క్రైస్తవ్యం తన పుట్టుకలోనే చనిపోయి ఉండేదే.

(8) **జ్ఞాపకార్థ చిహ్నాలు.** యేసు యొక్క పునరుత్థానం వాస్తవమైయుంటే, ప్రభురాత్రి భోజనం, ప్రభువు దినం అనేవాటి ప్రాముఖ్యతకు అర్థం ఉంటుంది. యేసు శరీర పునరుత్థానం లేకపోతే, ఈ జ్ఞాపకార్థ చిహ్నాలకు అర్థముండదు.

శరీర పునరుత్థానం జరిగియున్నట్టయితే, పేర్కొనబడిన రుజువులలో ప్రతి దానిని చిన్న జవాబు వివరిస్తుంది. వాస్తవాలన్నిటితో, మరి ఏ యితరమైన వివరణ ఏకీభవించదు. ఇతర వివరణలు పరిష్కరించగల వాటికంటె ఎక్కువైన సమస్యలను పరిచయం చేసి, ప్రశ్నలను, అనిశ్చయతను, కలతను విడిచి వెళ్లతాయి. యేసుని పునరుత్థాన విషయంలో ఒకడు నిర్ణయానికి రాకముందు ఈ ఎనిమిది రుజువులను పరిష్కరించాలి.

## ముగింపు

ఆయన మృతులలోనుండి లేవకపోతే, యేసు దేహానికి ఏమి సంభవించిందో మనం ఆరు వివరణలను చూచాం. వాటిని పరీక్షించగా, నిరూపణ లేనివి గాను, తృప్తిపరచలేనివి గాను ప్రదర్శింపబడ్డాయి. నిజంగా యేసు మృతులలోనుండి లేచాడనేది మాత్రమే రుజువులన్నిటితో ఏకీభవిస్తుంది, నిరీక్షణను కలిగిస్తుంది.

---

సూచన

[1]See Hugo McCord's lesson "Has God Worked Miracles?" in the upcoming Truth for Today book entitled *God and His Covenants With Man*.